# డిఎఫ్ఐ నిరామయం

## ధన్వంతరి మెడికల్ విభాగం

**ఆరోగ్యమే మహాభాగ్యము.** ఆరోగ్యవంతమైన శరీరము మానసిక ఆరోగ్యానికి సహాయపడుతుంది. ఆరోగ్యవంతమైన మనస్సు భౌతిక శరీర ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. ఈ రెంటికి విడదీయరాని సంబంధముంది. శారీరక, మానసిక ఆరోగ్యవంతులైన వ్యక్తులు సమాజ, ప్రపంచ ఆరోగ్యానికి, తరతరాల అభ్యున్నతికి మార్గదర్శనం చేస్తారు.

ఆధునిక వైద్యం శాఖోపశాఖలుగా విస్తరించి, ఎన్నో నూతన పరికరాలు నిరంతరం ఆవిష్కరింపబడుతున్నాయి. నిపుణులైన వైద్యులు, ఇతర సిబ్బంది, ఈ పరికరాల సమకూర్పు, వైద్యాలయ స్థాపన, ప్రభుత్వ పాలసీలు, సమాజంలో అందరికీ లోపిస్తున్న మానవతా విలువలు అన్నీ కలసి వైద్యాన్ని సేవారంగం నుండి లాభార్జన రంగంగా మరల్చినాయి. ప్రాణం అత్యంత విలువైంది కనుక తప్పనిసరి పరిస్థితులలో సామాన్యుడు కూడా వైద్యంకోసం దోపిడీకి గురికావలసి వస్తుంది. వైద్యాన్ని సేవగా చేయాలంటే వైద్యాలయ స్థాపన, పరికరాలు ప్రజలనుండి వితరణగా రావాలి. వైద్య సిబ్బంది మానవతా విలువలతో సేవలందించాలి.

నైతిక విలువలతో, మానవతా దృక్పథంతో లాభాలపై అత్యాశకాక నామమాత్రపు రుసుములతో వైద్యమందించాలని ధన్వంతరి ఫౌండేషన్ ఇంటర్నేషనల్ సంకల్పించింది. హైదరాబాద్ నడిబొడ్డున అంబర్‌పేటలో అర ఎకరా స్థలంలో సూపర్ స్పెషాలిటీ వైద్యాలయం నిర్మించబడుచున్నది. సామాన్యునికి సైతం అందుబాటులో ఆధునిక వైద్యం అందించాలనే ఈ మహదాశయానికి ధన్వంతరి సభ్యులందరూ వెన్నుదన్నుగా నిలవాలని పిలుపునిస్తున్నాము.

సభ్యులు ఈ క్రింది విధంగా పాల్గొనవచ్చు.

**డిఎఫ్ఐ నిరామయం ట్రస్ట్ :** లాభాపేక్ష లేని, స్వతంత్ర సేవా సంస్థ ద్వారా ధన్వంతరి ఫౌండేషన్ ఇంటర్నేషనల్ వైద్యసేవలందిస్తుంది. సభ్యులు *ఈ సంస్థకిచ్చే విరాళాలకు ఇన్‌కంటాక్స్ సెక్షన్ 80(జి) మినహాయింపు కలదు.*

1) **ఒక చదరపు అడుగు :** 1 చదరపు అడుగు నిర్మాణానికి దాదాపు రూ.2000/-లు అవసరమౌతాయి. సభ్యులు కనీసం ఒక చదరపు అడుగు కాని, దాని బహుళ సంఖ్యలలో గాని విరాళమందించవచ్చు. దాతల పేర్లు రిజిష్టర్‌లో నమోదు చేయబడతాయి.

2) **పోషకులు : రూ.1.00 (ఒక) లక్ష దాతలకు** 10 సంవత్సరాల వరకు వైద్యసేవలలో వసతి రుసుము, ఔట్ పేషెంట్ రుసుము, ల్యాబ్ పరీక్షల రుసుము, ఇన్ పేషెంట్ విభాగంలో సేవలరుసుములలో **5% రాయితీ కల్పించబడుతుంది.** దాతల పేరు / వారు సూచించిన పేరు కామన్ బోర్డుపై వ్రాయించబడుతుంది.

3) **రాజపోషకులు : రూ.5.00 (ఐదు) లక్షల దాతలు :** దాత కాని, దాత సూచించిన పేరు కాని ఇన్ పేషెంట్ రూమ్‌పై వ్రాయించ బడుతుంది. దాత, వారి కుటుంబ సభ్యులు ఐదుగురికి మించకుండ వైద్యసేవలలో పైన పేర్కొన్నట్లు 5% రాయితీ 15 సంవత్సరాల వరకు అందించబడుతుంది.

4) **మహారాజపోషకులు : రూ.50.00 (యాభై) లక్షలు :** ప్రతి అంతస్థులో ఒక విభాగానికి దాత / దాత సూచించిన పేరు వ్రాయించ బడుతుంది. దాత / దాత కుటుంబ సభ్యులు ఐదుగురికి మించకుండ వైద్యసేవలలో 10% రాయితీ 20 సంవత్సరాల వరకు కల్పించబడుతుంది.

5) **చక్రవర్తిపోషకులు : రూ.1.00 (కోటి)** దాత / దాత సూచించిన పేరు హాస్పిటల్ ఒక అంతస్తుకు వ్రాయించబడుతుంది. దాత/ దాత కుటుంబ సభ్యులు ఐదుగురికి మించకుండ పై వైద్యసేవలు 15% రాయితీ 20 సంవత్సరాల వరకు కల్పించబడుతుంది. ♣ **డిఎఫ్ఐ హాస్పిటల్ నిర్మాణము పూర్తి అయిన పిమ్మట వైద్యపరికరాలు కూడా విరాళంగా ఇవ్వవచ్చు.**

ధన్వంతరి సభ్యులందరూ తమ తమ శక్త్యానుసారము పై విధాలుగా పాల్గొని ఒక మహోన్నతమైన మానవతా సేవా కేంద్రం స్థాపన, నిర్వహణలో భాగస్వాములు కావాలని విన్నవిస్తున్నాము.

**"సర్వే సంతు నిరామయా:"** అన్న ఆర్ష సూక్తిని సాకారము చేయడానికి మనవంతు కృషి చేద్దాము.

**హాస్పిటల్ నిర్మాణము** పనులు ప్రారంభమైనాయి. పూర్తి సౌకర్యాలతో హాస్పిటల్ వైద్యసేవలందించే దిశగా కృషి చేస్తున్నాము.

ఇతర వివరములకు క్రింది ఇచ్చిన నెంబర్ల నందు సంప్రదించగలరు

**93471 23079, 93471 23078, 98491 59713, 93471 23076**

**BANK DETAILS :** Name of Beneficiary: **DFI NIRAAMAYAM** A/c Number : **555702010002167** IFSC Code : **UBIN0802018** Name of the Bank & Branch : **Union Bank of India, Himayatnagar, Hyderabad.**

---

డా. పంతంగి కమలాకర శర్మ

ఫౌండర్ / మేనేజింగ్ ట్రస్టీ | 93910 56404